Regd. No. H 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 14-12-73

'ఆల్విటాల్'

నరముల బలహీనత్వము, రక్తపుష్టి శీఘ్రశక్తి కలిగించి నూతనతేజస్సు పొందగలరు.

220 మి. లీ. రూ 5-90 లు

450 మి. లీ. రూ 10-90 లు

అన్ని మందులషాపులలోను దొరకును కోరినవారికి కేటలాగు ఉచితం.

ఏ. యస్. ఫార్మా

రాయాజీవీధి - నెల్లూరు

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 48

"ULUCEM"

(ఓలూసెమ్)

వాటర్ప్రూఫ్ సిమెంటు పెయింట్

మీ యింటిగోడలకు రంగు రంగుల ఓలూసెమ్ వేయండి అందంగానూ వుంటుంది. గోడలోనికి చెమ్మను చేర నివ్వదు, తయారుచేయువారు:

శోభా పెయింట్సు

కోదండ నగర్ :: నెల్లూరు-3.

ఫోన్ : 506

# నెల్లూరు మంత్రిత్వం ఎవరికి?

## రంగంలో ఆనం వెంకటరెడ్డి, రేబాల దశరథరామ రెడ్డి

నెల్లూరుకు మంత్రిత్వం వుంటుందా? వుంటే ఎవరికి?

జిల్లా రాజకీయవర్గాలను వేధిస్తున్న ప్రశ్నలివి. ప్రజలను, పాఠకులను కూడా ఆలోచింపజేస్తున్న ప్రశ్నలివి. కాని సూటిగా సమాధానం చెప్పగలవారెవరు-ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తప్ప?

మంత్రిత్వానికి రంగంలోవున్న అభ్యర్థులిరువురు-శ్రీ ఆనం వెంకటరెడ్డి, శ్రీ రేబాల దశరథరామరెడ్డి. వెంకటగిరి రాజా, డేగా రామగోపాలరెడ్డిగారలకుకూడా ఆశవుంది; ప్రస్తుత పరిస్థితులనుబట్టి చూస్తే అది అడియాసే కావచ్చు. అందువల్ల పోటీలో పై ఇద్దరే మిగులుతారు.

నెల్లూరుకు ప్రాతినిధ్యం వుండేట్లుంటే, ఈ ఇద్దరిలో ఎవరిపట్ల మొగ్గు చూపుతారు ముఖ్యమంత్రి? ఇరువురి అభ్యర్థిత్వాలను తులనాత్మకంగా పరిశీలిస్తే, ఫలితం ఏ విధంగా వుండబోయేది వూహించుకో వచ్చునేమో ననిపిస్తుంది.

రేబాల దశరథరామరెడ్డిగారికి అర్హతల కొరతలేదు; అందరికంటే అత్యధికంగానే వున్నాయి. అనాది కాంగ్రెస్ వాది; జైలు శిక్షననుభవించినవాడు; విద్యాధికుడు; విశేషమైన అనుభవమున్నవాడు; మృదుభాషి; ఎందులోనూ గడుసుతనం లేని సామ్యశీలి; తామరాకుమీద నీటి బిందువు వంటి స్వభావి; నిష్కళంకుడు. వీరి మంత్రిత్వానికి జిల్లాలో వారికంటే, ఇతరుల ఒత్తిడి ఎక్కువంటారు. రఘురామయ్య, కె.ఎల్.ఎన్. ప్రసాద్, డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు వీరి అభ్యర్థిత్వాన్ని బలపరు

—కొరవ 7 వ పేజీలో



## అనన్య సాహితీపోషకుడు, అవిరళ దానధారేయుడు

# శ్రీ తిక్కవరపు రామరెడ్డి అస్తమయం

సరిగ్గా నెలరోజులు జీవన్మరణాలమధ్య ఊగిసలాడి, 9 తేది సాయంకాలం 6 గంటలకు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు మద్రాసు - విజయా హాస్పిటల్లో కన్నుమూశారు. ఆయన భౌతికకాయం ఆరాత్రే నెల్లూరికి తీసుకరాబడి, 10 తేది మధ్యాహ్నం అంత్యక్రియలు జరుపబడ్డాయి. వారి పెద్ద కుమారుడు శ్రీ పట్టాభిరామరెడ్డి శాస్త్రోక్తంగా దహన సంస్కారక్రియలు జరిపారు.

రామరెడ్డిగారు నవంబరు 10 తేది అకస్మాత్తుగా అస్వస్థులయ్యారు. ఉదరకోశంలో రక్తనాళాలు చిట్లి గడ్డకట్టింది. పదిరోజులపాటు నెల్లూరులో చికిత్సపొంది, 21 తేది మద్రాసుకు తరలింపబడి, విజయా హాస్పిటల్లో సమర్థులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం పొందుతుండినారు. పెద్ద వయస్సు, బలహీనతల కారణంగా ఆపరేషన్ చేసే అవకాశంలేక, ఆశ వదలుకున్నారు. 6, 7 తేదుల్లో పరిస్థితి అంతో శనకరంగా వుండిందికాని, కోలుకున్నారు. 8 తేది స్పృహరాగానే 'ముఖ్యమంత్రిగా ఎవరిపేరు చెప్పింది ప్రధాని?' అని బలహీనంగా అడిగారట. వెంగళరావు-అంటే, సంతోషించారట. మళ్లీ 9 తేది ముందు కొచ్చింది; సాయంకాలం 6 గం.లకు ఆయన అస్తమించారు.

రామరెడ్డిగారి వయస్సు 83 సం॥రాలు; 1891 మార్చి 19 ఆయన జననం. ఆయన సతీమణి సుదర్శనమ్మ 1936 లోనే పరమపదించింది. ఇద్దరు కుమారులు- 'ఫిడేలు రాగాలడజ'తో కవితాలోకంలో సుప్రసిద్ధుడై, 'సంస్కార'తో అంతర్జాతీయ చలన చిత్రరంగంలో ధ్రువతార అయిన శ్రీ 'పఠాభి' (పట్టాభిరామరెడ్డి) ఆయన పెద్ద కుమారుడు; శ్రీ శివకుమార్ రెడ్డి ద్వితీయపుత్రుడు. కుమార్తెలు నల్గురు-శ్యామలాదేవి, డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారి ధర్మపత్ని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి శకుంతలమ్మ, చిత్తూరుజిల్లా శాసనసభ్యురాలు శ్రీమతి అనసూయాదేవి. అందరి ఉన్నతినిచూచి, కొరతలేని జీవితం గడిపి, సంతృప్తిగా కన్నుమూసిన పూర్ణ ధన్యజీవి శ్రీ రామరెడ్డి. అంత్య ఘడియల్లో ఆయనకు కుమార్తెలు, కుమారులు, అల్లుడు డాక్టర్ గోపాలరెడ్డి ప్రభృతులు ప్రక్కనే వుండినారు.

రామరెడ్డిగారి అస్తమయంతో ఒకశకం అంతరించింది; ఒక అపూర్వాధ్యాయం పరిసమాప్తమైంది; అర్థశతాబ్దంపాటు అఖండంగా వెలిగిన జ్యోతి ఆరిపోయింది. ఆయన వ్యక్తిత్వం బహుముఖమైంది. జిల్లాలో కాంగ్రెసు ఆదిపురుషుల్లో ఆయన ప్రముఖుడు; సాహిత్యపోషణలో తనకుతానే సాటి అనిపించుకున్న అక్షరాభిమాని; అవిరళ దానధారేయుడు. ఒడిదుడుకులు, మిట్టపల్లాలులేకుండా ఆద్యంతం ఉజ్జ్వలంగా ఉన్నతంగా సాగిపోయిన నిండుజీవితం ఆయనది. రాజకీయాల్లో రాణించాడు; వ్యాపారంలో లక్షలార్జించాడు; నిరంతర సాహిత్యసమారాధనలు జరిపించాడు; దాన కార్యాల్లో అద్వితీయుడనిపించుకున్నాడు.

నెల్లూరుజిల్లాలో 1920లో జిల్లాకాంగ్రెసు సంఘం స్థాపించబడ్డప్పుడు దానికి రామరెడ్డిగారు, వెన్నెలకంటి రాఘవయ్యగారు మొట్టమొదటి కార్యదర్శులు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, 1922లో జైలుకువెళ్లారు.

—కొరవ 7 వ పేజీలో



9-12-73 తేది ఆదివారం మా తండ్రిగారైన

తిక్కవరపు రామిరెడ్డిగారు

స్వర్గస్థులైరి.

వారి పెద్దకర్మ 18, 19 తేదులలో జరుగును.

18-12-73 నిలుపు. 19-12-73 రేవు.

ఇట్లు,

తిక్కవరపు పట్టాభిరామరెడ్డి,

తిక్కవరపు శివకుమార్ రెడ్డి.

సుదర్శనమహల్,

మూలాపేట

నెల్లూరు-3.

ఫోను : 1259

గీతా ట్రావెల్స్ (REGD)

H O MADRAS-53.

—: బ్రాంచి :—

16/758, శంకరాగ్రహారం, నెల్లూరు-1.

రైలు అన్నితరగతుల బెర్త్ మరియు సీట్లు విమాన, ఓడ ప్రయాణముల రిజర్వేషన్లు, పాస్పోర్టు, వీసాలు, వినోద, విజ్ఞాన యాత్రలు కార్లు టూరిస్టు బస్సులకొరకు సంప్రదించండి.

శ్రీలంక (సిలోన్) యాత్ర

15 రోజులు మాత్రమే

26-1-74 ఉ॥ 5-00 గం॥కు శుభముహూర్తమున

స్పెషల్ బస్సు నెల్లూరు ఆఫీసువద్దనుండి బయలుదేరును

(ప్రకృతిశోభకు నయనానందకరమగు ద్వీపం)

ఓడ ప్రయాణము ఇతరఖర్చులతోసహా

రూ. 600 మాత్రమే!

(రెండుపూటల భోజనంతో, కాఫీ, టిఫిన్, లాడ్జింగ్ అన్ని ముఖ్యప్రదేశములు చూపుటకు గాను బాను, చార్జీలు, పాస్పోర్టు, వీసా ఖర్చులతోసహా)

టిక్కెట్టు 1-కి 100 రూపాయలు అడ్వాన్సుగా చెల్లించవలెను

పెద్దిరెడ్డి శేషారెడ్డి,

అధ్యక్షులు.

# మనము రష్యన్లు కలయడం అబ్బురమా?

## ఒప్పందపు ఉపకారం ఎవరికి కలుగుతుంది? మింగుడురాయళ్లకా? సామాన్యప్రజకా?

చుండి జగన్నాథం

ఎవరెన్ని చెప్పినా మన ప్రభుత్వంకూ, రష్యా ప్రభుత్వంకూ గుణాత్మకమైన భేదం వున్నది. అమెరికన్ పరిపాలక వర్గానికీ, సోవియట్ యూనియన్ పాలక బృందానికీ ఇంతకంటె అధికమైన గుణాత్మకభేదం వున్నది. ఇంకా మనమే నయం.

అమెరికన్లు-రష్యన్లు అంతటి గుణాత్మక భేదాలతో కలిసిపోగా లేనిది మనము-రష్యన్లు కలిసిపోవడం అబ్బురమా?

ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అవుతూ వుండే కాలమిది! అందువలన ఇటువంటి వైచిత్రాలెన్నో సంభవం అవుతూనేవుంటవి.

పాతపుస్తకాలిక పనికిరావు. కొత్త చదువులు చదుకోవలెను.

సిద్ధాంతాల రాద్ధాంతాలకాలం పోయింది. రాజ్యాలు, రాజ్యాల ప్రయోజనాలు ముఖ్యమైనవి. వీటి ఆధారంమీద ప్రపంచ శాంతిని నెలకొల్పుకోవలెనని అగ్రాగ్ర రాజ్యాలు రెండూ సంకల్పించు కున్నవి.

1971 లో, పిమ్మట 1973 లో ఆ సంకల్పానికి రూపకల్పన జరిగింది.

అందుకే పశ్చిమాసియాలో ఉభయులుం కలిసి మంటలను చల్లార్చినారు.

అందుకే బ్రెజ్నెవ్ ఢిల్లీవర్చి చేసుకుని పోయిన ఒప్పందాల కార్యకలాపాన్ని అమెరికన్ విదేశాంగ మంత్రి కిసింజర్ హర్షించాడు.

ఇంకా కొంత కాలానికి అమెరికా-రష్యాలు కలిసి ప్రపంచసంస్థద్వారా లోకోద్ధరణ కార్యక్రమాలను కొనసాగిస్తవి. ఇది భవిష్యద్వాణి తెల్పిన విషయం.

ఇదంతా గమనించి భారత-సోవియట్ ఒప్పందాలపై వ్యాఖ్య చేయడం మంచిది.

ఇక భారత-చెక్ ఒప్పందం అంటారా, హుసాక్ స్థానే దూబ్‌చెక్ వద్చినా అంతే జరిగేది. దూబ్‌చెక్ విగ్రహానికి జీవనమూది గట్టి ఆయన విధానాన్నే అనుసరిస్తున్నారు. —క్రూశ్చేవుకు జీవసమాధిచేసి ఆతడి విధానాన్నే రష్యాలో అనుసరిస్తున్నట్లుగా!

దూబ్‌చెక్ ఏమన్నాడు? Communism with a human face అనగా కారుణ్యభావంగల (మానవత్వం దీపించే) కమ్యూనిజం కావాలనన్నాడు. తొందరపడి ఆయన ఉద్యమాన్ని అపార్థం చేసుకుని రష్యా నాయకులు దానిని అణచి వుండక పోతే, ఈనాడు రష్యా అవలంబించే మార్గానికి దూబ్‌చెక్ పంథా ఎంతో ఉపకారిగా వుండేది.

చైనా భారతదేశం పట్ల ప్రవర్తించినట్లుగానే గుడ్డిగా, అమిత తొందరపాటుతో; రష్యా చెక్ సీమ పట్ల ప్రవర్తించింది. సాటి కమ్యూనిస్టు సీమలైన బల్గేరియా, హంగరీ, పోలాండ్, తూర్పుజర్మని దేశాలను కల్పుకుని రష్యా అదేశం మీదికి దండెత్తి వచ్చింది. యుగాస్లావియా, రుమేనియా సీమలు (అవీ కమ్యూనిస్టు దేశాలే) ఆ చర్యను ఆమోదించలేదు; కాగా, తీవ్రమైన ఆక్షేపణ తెల్పినవి. చెక్ అణచివేత పూర్తి కాగానే యుగాస్లావియా (మార్షల్ టిటో రాజ్యం), రుమేనియా (చౌసెస్కూ రాజ్యం)ల పని పట్టిస్తారనే వదంతి ప్రబలినది. కాని, భాగ్యవశాత్తూ అది వదంతిగానే నిల్చింది.

ఆ యుగోస్లావియా, రుమేనియా సీమల అధిపతులు సోవియట్ యూనియన్ రాజ్యానికి ఆదరణీయులైనారు. చెక్ సీమలో సైతం దూబ్‌చెక్ సహచరులు కొందరు ఆదరణీయులైవున్నారు. ఆ కోవకు చెందినవాడే హుసాక్!

ఇంతకూ చెప్పవచ్చిందేమంటే, అభిప్రాయభేదాలు వస్తే ఒకర్నొకరు వివిధంగా అపరించుకోవలసినదీ తెలియక ఎర్రని ప్రపంచంలో నానా భీభత్సం జరిగింది. ఇప్పుడు రష్యాలో విఖ్యాత పురుషులైన కొందరి అభిప్రాయాల విషయంలో వివాదం-రభస రేగింది. లోకమాన్యులైన రచయితలు, శాస్త్రజ్ఞులు, విజ్ఞులు ఆ విద్యుత్ ప్రకాండులను హింసించడం న్యాయం కాదని విజ్ఞప్తి చేసినారు. ఆ విన్నపము పెడచెవినబడదని అనుకొంటాము.

ఈ విధంగా ప్రపంచం ఘోరకలిలో నుండి సామ్యావస్థలోకి పోతున్నది గనుక



మంచి మిత్రుడు (బ్రెజ్నె...

భారత-సోవియట్ యూనియ... దాంవలన ఉపకారమే కలు... విశ్వసింతాం.

ఐతే ఆ ఉపకారం మన... ఎవరికి కలుగుతుంది? ఇదీ గీ... ప్రజలకు ప్రభుత్వానికీ మధ్యగల... రాయుళ్ళకా లేక వ్యాపారస్తు... బలంగల వర్గాలకా, బలహీనవర్గా...

మనదేశంలో కరువు... సాయం ఎవరికి ఏ విధంగా... లోనే సంవత్సరాలుగా జేసింది... గదా? అందువలన మా భయం...

—కొరవ 10...




# క్రిస్టమస్ - న్యూ ఇయర్ బహుమతులు

నెల్లూరు పూర్ణా బ్రెడ్ మ్యానుఫాక్చరింగు కంపెనీవారు క్రిష్టమస్ - న్యూ యియర్ - నూతనసంవత్సర శుభాకాంక్షలతో అభిమానులకు అందజేయు చక్కని అవకాశము.

పిల్లలను, పెద్దలను ఆకర్షించి, ఆనందింపజేయుటయే మా ప్రత్యేకత.

## రుచికి - శుచికి పెట్టినది పేరు మా పూర్ణా

మీరు కోరినసైజులలో, అందరికి అనుకూలమైన ధరలతో అందజేయుటయే మా ధ్యేయం. నూతన సంవత్సర సందర్భమున మేము అందజేయు క్రొత్తరకముల కేకులు 400 గ్రాములు, 800 గ్రాములు, 1200 గ్రాములు, 1600 గ్రాములు, 2000 గ్రాములు ఈ సైజులలో దొరకును.

——— పేర్లు ———

| | | | |
|---|---|---|---|
| 1. ఫ్లవర్ బాస్కెట్సు | 4. ఆల్ మండ్ పేస్టు కేక్ | 7. పనసపండు కేక్ | 10. ఫ్లవర్ కోవా కేక్ |
| 2. బైబుల్ కేక్ | 5. హాట్ కేక్ | 8. ఆటిజ కేక్ | 11. కిస్ కిస్ కేక్ |
| 3. గీతా కేక్ | 6. పైనాపిల్ కేక్ | 9. వోవల్ కేక్ | 12. ప్లమ్ కేక్ |

స్పెషల్ బిస్కట్సు, ఫ్రూట్ బిస్కెట్సు, డైమను బిస్కెట్సు, హాన్ హోల్డు క్రీమ్ బిస్కెట్సు, సాల్టు బిస్కెట్సు, కోకో బిస్కెట్సు, క్యాండినెట్ బిస్కెట్సు. ఫ్లవర్ బిస్కెట్సు, వెనెలా క్రీమ్ బిస్కెట్సు.

అసార్టెడ్ చిన్న కేకులు, డజనుబాక్సులు

19-12-73 నుండి 10-1-74 వరకు డజను కేకుబాక్సులు కొన్నవారికి ప్రతి డజనుబాక్సుకు ఒక ప్రైజు యిచ్చెదము.
అవి అన్నియూ ఈ క్రింది మా ఏజన్సీలలో దొరకును.

| | | |
|---|---|---|
| పూర్ణా జనరల్ స్టోర్సు, సుబేదారుపేట | నెల్లూరు. | లక్ష్మి వెంకటేశ్వరా షో రూం, తిరుపతి |
| శ్రీ వెంకటేశ్వర స్టోర్సు, ఆత్మకూరుబస్టాండు | ,, | ఏ. యజ. శ్రీనివాసులునాయుడు, కాళహస్తి |
| శ్రీనివాసా జనరల్ స్టోర్సు, స్టోన్ హౌస్ పేట | ,, | వెల్ కం ఏజన్సీస్, నాయుడుపేట |
| హోటల్ పూర్ణ, స్టోన్ హవుస్ పేట. | ,, | శ్రీ కృష్ణా ఫ్యాన్సీ స్టోర్సు, సూళ్లూరుపేట |
| పి. శ్రీనివాసులు (శ్రీరాం ఏర్ కన్డిషన్డ్ హాల్) | ,, | వాణి ఫ్యాన్సీ స్టోర్సు, గూడూరు |
| పూర్ణా లాడ్జి, ఆర్. ఆర్. వీధి, | ,, | అమరా ఫ్యాన్సీ స్టోర్సు, పొదలకూరు |
| గోపి రెస్టారెంటు, (టౌనుహాలు ఎదుట) | ,, | వెంకటరమణా జనరల్ స్టోర్సు, ఆత్మకూరు |
| శ్రీనివాస క్యాంటీన్, ట్రంకురోడ్డు | ,, | వెంకటేశ్వర ఏజన్సీస్, బుచ్చి |
| రాధాకృష్ణా ఫ్యాన్సీ స్టోర్సు, శ్రీనివాసఅగ్రహారం | ,, | లక్ష్మి బిస్కెట్ సెంటర్, కావలి |
| ధనలక్ష్మి ఫ్యాన్సీస్టోర్సు, బాలాజీనగరు | | యజ. మాలకొండయ్య, యజ. వెంకటేశ్వర్లు, కందుకూరు |

గమనిక:— త్వరలో అధిక విటమినులు, ప్రొటీనులు కలిగిన మా నూతన రొట్టెలు ప్రజలకు సప్లయిచేయుదుమని చెప్పుటకు సంతసించుచున్నాము. మార్కెట్టులో మైదా వగైరా కావలసినంత దొరకక పోయినప్పటికి ఎన్నోయిబ్బందులకు వోర్చి ప్రజలకు రొట్టె సప్లయిచేయుచున్నందుకు మేము ఎంతో గర్వపడుచున్నాము.

ఇట్లు,
ప్రజాభిమానంకోసం ఎల్లప్పుడు ఎదురుచూచు

**పూర్ణా బ్రెడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, నెల్లూరు.**

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.